




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


శనివారం,
ఫిబ్రవరి 28, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఈ ఏడాది చివరికి
## 10 లక్షల పైగా గృహ ప్రవేశాలు జరిపిస్తాం

**ఈ ఏడాది డిసెంబర్ నాటికి 10 లక్షల ఇళ్లు లబ్ధిదారులకు అందజేత**

- నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఉచితం
- రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయాభివృద్ధికి ఐదు సూత్రాల అమలు
- లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీ ఏర్పాటు



రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గృహ నిర్మాణం, వ్యవసాయ శాఖల పద్దులపై జరిగిన చర్చలో సీఎం ప్రసంగించారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 10 లక్షలకు పైగా ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిపిస్తామని ఆయన సభలో ప్రకటించారు. ఇప్పటికీ ఇళ్లు లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ధ్యేయమని సీఎం తెలిపారు. రాయచోటి నుంచి ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించామని, ఈ ఏడాది ఉగాది నాటికి దాదాపు 3 లక్షల ఇళ్లలో లబ్ధిదారులు చేరేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జూన్ నాటికి మరో 2.26 లక్షలు, సెప్టెంబర్ నాటికి ఇంకో 2.10 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రణాళికను వివరించారు.

## ఇక కోర్ అర్బన్ చట్టం



- జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తయారు చేయాలని అధికారులకు ఆదేశం
- అన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచన.. కోర్ ఏరియాలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలి
- ఓఆర్ఆర్ లోపల రోడ్లలన్నింటినీ పురపాలక శాఖ పరిధిలోకి తేవాలి
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఔటర్ రింగురోడ్డు పరిధిలోని (కోర్ అర్బన్) మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తించేలా గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టాన్ని తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుమతులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులు తొలుత చేపడతామని సీఎం తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ఏరియాలో పారిశుధ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పలు ప్రాంతాల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియక ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారని, ముందుగా చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు.

- మిగతా 2వ పేజీలో

### మావోయిస్టు నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తా

- చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చన్న ముఖ్యమంత్రి
- చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేస్తుందని వ్యాఖ్య
- ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ పట్టుకుంటే నడవదని మాజీ మావోయిస్టు కీలక వ్యాఖ్య

2లో



### ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంతకమే


- చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ
- శ్రీకాకుళం, రాజమండ్రి ఘటనలతో డజనుకు పైగా మృతి చెందారని వెల్లడి
- గత 14 నెలల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన
- ప్రభుత్వం వెంటనే మేల్కొని చర్యలు చేపట్టాలని డిమాండ్

2లో

### బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి

- బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో పర్యటించిన కిషన్ రెడ్డిబస్తీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి
- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు ఆదేశం





### అఫ్ఘానిస్తాన్‌పై పాక్ దాడులు

- ‘ఆపరేషన్ గజబ్ లిల్ హక్’లో 274 మంది తాలిబన్లు మృతి..
- 400 మందికి గాయాలు
- తాలిబన్ల దాడులను తిప్పికొట్టడానికే రంగంలోకి దిగామన్న పాకిస్తాన్
- వివాదాలను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలని చైనా, రష్యా సూచన

2లో



### నేను చెప్పినట్టే తీర్పు వచ్చింది

- ఢిల్లీ లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు
- పార్టీ పెట్టేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఇది నాకు ఆశీర్వాదమే

2లో

### రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

- గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదన్న లోకేశ్
- తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ
- చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్
- 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస



2లో



## ప్రైవేట్ పెట్టుబడులు వెల్లువెత్తాలి

**నవీన ఆవిష్కరణలకు నడుం బిగించాలి పారిశ్రామిక వర్గాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచన**

న్యూఢిల్లీ: దేశంలో మరిన్ని పెట్టుబడులు, నవీన ఆవిష్కరణలకు భారత పారిశ్రామిక వర్గాలు తక్షణమే నడుం బిగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రైవేట్ రంగం సైతం కీలక పాత్ర పోషించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వరుస బడ్జెట్‌ల ద్వారా పెట్టుబ డులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం పెట్టుబడి వ్యయాన్ని భారీగా పెంచుతోందని గుర్తుచేశారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన
# మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప

బాలాపూర్, వార్త మిర్రర్ : జిహెచ్ఎంసి 59 వ డివిజన్ జిల్లెలగూడ పరిధిలోని ద్వారకామయి నగర్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఆర్ న్ రెడ్డి నగర్ లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ప్రోత్సాహంతో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంజూరైనటువంటి 20 లక్షల సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ టిపిసి రాజు రంజిత్ రెడ్డి , సెక్రటరీ కరుణాకర్ యాదవ్ నరేష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీ గట్టు నరసింహ , అశోక్ ,రామాచారి భావన శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ యొక్క సిసి రోడ్ శాంక్షన్ చేసి వర్క్ స్టార్ట్ చేసినందుకు కాలనీవాసులందరూ ఎమ్మెల్యే సబితా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



## భువనగిరి మండల ప్రజలకు
## జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు
### తాజ్ పూర్ గ్రామంలో సైన్స్ ఫెయిర్‌ను
### విజయవంతం చేద్దాం: సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనను ప్రోత్సహించడానికి మరియు మన జీవితాలను మెరుగుపరచడంలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి అంకితం చేయబడింది, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుందాం.! ప్రగతి పథంలో నడుద్దాం.! అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు

# చిలుకూరు ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

### నేడు చిలుకూరులో అంత్యక్రియలు

మొయినాబాద్: చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చ కుడు, ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందరరాజన్ (90) కన్నుమూశారు. అనారోగ్యం బారిన పడిన ఆయన ఐదేళ్లుగా ఇంటికే పరిమితమయ్యారు. శుక్రవారం మధ్యా హ్నం అస్వస్థతకు గురికాగా, భాస్కర ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్టు తెలిపారు. వెంకటరాఘవాచారి కోమలమ్మ దంపతులకు 1938 జూలై 4న సౌందరరాజన్ జన్మించారు. ఆయన బా ల్యం చెన్నైలో గడిచింది. 10వ తరగతి వరకు అక్కడే చదివా రు. ఇంటర్ నుంచి పై చదువులు హైదరాబాద్‌లో పూర్తి చేశా రు. ఎంకామ్, ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన అనంతరం ఉపాధ్యా య వృత్తిలో చేరారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్ డీ పూర్తిచేసి అక్కడే ప్రొఫెసర్‌గా చేరారు. వర్సిటీలో కీలక పదవులు నిర్వహించారు. చివరగా వర్సిటీ రిజిస్ట్రార్‌గా 1999 వరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు.సౌందరరాజన్‌కు లక్ష్మీనరసింహన్, రంగరాజన్, మురళీధరన్ కుమారులు. ఆయన భార్య వసుమతి 2018లో మరణించారు.

**ఆలయానికి ప్రత్యేక గుర్తింపు**

సౌందరరాజన్ ఉద్యోగం చేసే సమయంలో సెలవులు ఉన్న ప్పుడు చిలుకూరు ఆలయానికి వచ్చి వెళ్లేవారు. ఉద్యోగ విరమణ తర్వాత పూర్తిగా చిలుకూరుకు వచ్చారు. 2000 నుంచి సౌందరరాజన్ ఈ ఆలయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకొచ్చా రు. భగవంతుని సన్నిధిలో అందరూ సమానమేనని.. టికెట్లు, హుండీ, కానుకలు లేకుండా అందరూ ఒకే వరుసలో వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలనే నినాదంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ఆలయంలో హుండీ తీసేశారు. సౌందరరాజన్ ప్రభుత్వంతో పోరాటం చేసి ఆలయం దేవాదాయ శాఖలోకి వెళ్లకుండా అడ్డుకొని.. స్వయం ప్రతిపత్తి కలిగిన దేవాలయంగా కొనసాగిస్తూ వచ్చారు.

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

**ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదన్న బండి సంజయ్**

**రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న**

**రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టు యూనియన్‌లో సీనియర్ల అలక

**ఒకే వ్యక్తి పలుమార్లు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియామకం**

**మాకు ఎప్పుడు అవకాశం వచ్చేది సీనియర్లు?**

**అటు రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవి**

**జిల్లాలో ఆ యూనియన్ కు తగ్గుతున్న ప్రాధాన్యత**

**రెండవ క్యాడర్ ను ప్రోత్సహించని అధి నాయకత్వం**

**ఇక ఆ యూనియన్ లో కొనసాగలేము?**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, ఫిబ్రవరి 27 : పత్రికా రంగంలో ఉన్న ఒక యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఒకే వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సీనియర్ పాత్రికేయులు కొందరు గరం గరంగా ఉన్నారు. ఆ వ్యక్తి వల్ల మేడ్చల్ జిల్లాలో రాను రాను ఆ యూనియన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈసారి జిల్లా అధ్యక్షుడిని మార్చినా ఆ యూనియన్ లో ఆ వ్యక్తి మార్కు ప్రదర్శించడం వల్ల చాలా మంది సీనియర్ జర్నలిస్టులు అలక వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఆ యూనియన్ కార్యవర్గంలో కోశాధికారిగా కొనసాగుతున్న వ్యక్తికి మేడ్చల్ జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా నియమించడం ఎంత వరకు సమంజసమని కొందరు సీనియర్ పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని యూనియన్ల సభ్యులు కలిసి ఒకటిగా ఉన్న ప్రెస్ క్లబ్ లో ఆ వ్యక్తి పుణ్యమా అంటూ నేడు ఉప్పల్ లో మూడు ప్రెస్ క్లబ్బులు, కాప్రాలో మూడు ప్రెస్ క్లబ్బులు ఏర్పడ్డాయని పాత్రికేయ మిత్రులు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రెస్ క్లబ్ ల తీర్మానాలను తుంగలో తొక్కి రెండు రెండు ప్రెస్ క్లబ్ లలో కొనసాగుతూ అటు మేడ్చల్ జిల్లా లోని బొమ్మరాసిపేటలో మొన్నటికి మొన్న పట్టా పొందాడని వారు విమర్శిస్తున్నారు. 2008 సంవత్సరంలో కీసర, కాప్రా మండలాలకు సంబంధించిన సుమారు 48 మంది పాత్రికేయులకు అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 120 గజాల చొప్పున లే అవుట్ చేసి పట్టాలు అందజేశారు. ఆ టైంలో కూడా ఈ వ్యక్తి బినామీ పేర్లతో నాలుగు పట్టాలను కైవసం చేసుకున్నాడని, అంతే కాకుండా లబ్ధిదారులైన కొందరు పాత్రికేయుల వద్ద రూ. 25 వేల నుంచి లక్ష వరకు డిమాండ్ చేసి నలుగురి వద్దకు డబ్బులు తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. భూ యజమాని జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి లక్ష రూపాయల విరాళం ఇస్తానన్న విషయాన్ని కప్పిపుచ్చి సుమారు 150 గజాల స్థలాన్ని బై నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేపించుకొని అమ్మేశాడని, పాత్రికేయులకు కేటాయించిన స్థలాన్ని చదును చేయడం కోసం ఒక్కో రిపోర్టర్ వద్ద 2008 లోనే రెండు వేల రూపాయల చొప్పున వసూలు చేసి కొద్ది పాటి డబ్బులు ఖర్చు పెట్టి మిగతా డబ్బులకు నేటికీ లెక్కా పత్రం లేదని వారు విమర్శిస్తున్నారు. దశాబ్దాలుగా అన్ని భరిస్తూ వస్తున్న తాము ఇక ఆ వ్యక్తి స్వార్థం వల్ల ఆ యూనియన్ లో కొనసాగలేమంటూ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆ యూనియన్ కు త్వరలోనే గుడ్ బై చెప్పనున్నట్లు పలువురు పాత్రికేయులు గుసగుసలాడుకుంటున్నారు. పాత్రికేయులకు పాత్రికేయులే శత్రువులు అన్నట్టుగా ఆ వ్యక్తి పనితీరు ఉందని, ఇప్పటికైనా యూనియన్ పెద్దలు స్పందించి సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూ పదవులలో అందరికీ అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**::: హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి**




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 27 : చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్ ) సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.అరైవ్అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ భాగంగా టూ వీలర్‌పై ప్రయాణించే రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు ఓవర్‌టేక్ చేసే సమయంలో కుడివైపు నుంచే చేయాలని, కారులో ప్రయాణించే వారందరూ సీటుబెల్ట్ ధరించాలన్నారు. అలాగే నెమ్మదిగా ప్రయాణించే వాహనాలు ఎల్లప్పుడూ రోడ్డుకు ఎడమవైపునే నడపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్, ప్రైవేట్ వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు సహా సుమారు 10మందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన పలు అంశాలపై చర్చలు నిర్వహించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచడం, సురక్షిత రవాణా పద్ధతులను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.కార్యక్రమంలో ఐఓసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్‌యూలో విద్యార్థులపై దాడి హేయమైన చర్య

**వీసీ తక్షణమే రాజీనామా చేయాలనీ ఎస్ఎఫ్ఐ డిమాండ్**




దేవరకొండ ఫిబ్రవరి 27 వార్త మిర్రర్: దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన అమానుష దాడిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్చేస్తూ . శుక్రవారం దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అండతోనే క్యాంపస్‌లలో మత విధ్వంశాలు స్వైరవిహారం చేస్తున్నారని మండిపడ్డారు.ముసుగులు ధరించి విద్యార్థినుల హాస్టళ్లలోకి చొరబడి,ఇనుప రాడ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు.ప్రశ్నించే గొంతుకలను హింసతో అణచివేయలేరని,విద్యార్థి లోకం ఈ దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా విద్యార్థి నాయకుల బహిష్కరణ ఎత్తివేయాలని అన్నారు.విద్యార్థులు తమ విద్యార్థి సంఘాన్ని ఎన్నికల తమ ప్రతినిధులను ఎన్నుకున్నారని వి.సి.ని వైఖరిని ప్రశ్నించినందుకు వారిని క్యాంపస్ నుండి బహిష్కరణ చేయడం దుర్మార్గపు చర్య తక్షణమే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలి లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.వీసీకి పదవిలో ఉండే అర్హత లేదన్నారు.క్యాంపస్‌లో గంటల తరబడి హింస జరుగుతున్నా, పోలీసులు చూస్తూ ఉండిపోయారని,యూనివర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ధ్వజమెత్తారు. విద్యార్థులకు కనీస రక్షణ కల్పించలేని వీసీకి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, ఆయన వెంటనే వైదొలగాలని డిమాండ్ చేశారు.బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నక్క మొక్క గణేష్,చీమట శివ, జైరాం, అరవిందు, ప్రశాంతు, సంపత్, కొండల్, మహేష్,గంగరాజు, సాయిరాం,అభిషేక్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సుర్వి శంకరయ్య మరణం బాధాకరం

## గీత పనివరాల సంఘం జిల్లా
## కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్



సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 27( వార్త మిర్రర్): గీతా పనివారాల సంఘం మండల నాయకులు సుర్వి శంకరయ్య మరణం బాధాకరమని గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి శంకరయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని గీత పనివారాల సంఘం నాయకులు పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గీత కార్మిక సంఘానికి సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య గౌడ్, సుర్వి ముత్యాలు, సుర్వి రాములు, మొగుదాల యాదయ్య,కొండ సత్తయ్య,లక్ష్మయ్య, మొగుదల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గుడిమల్కాపూర్‌లో ఘనంగా ప్రారంభమైన 'సౌక్ ఎ డెక్కన్' ఎక్స్‌పో

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 : హైదరాబాద్‌లోని అతిపెద్ద లైఫ్‌స్టైల్ ప్రదర్శనల్లో ఒకటైన 'సౌక్ ఎ డెక్కన్' మూడు రోజుల గ్రాండ్ ఎక్స్‌పో గుడిమల్కాపూర్‌లోని కింగ్స్ క్లాసిక్ గార్డెన్ అండ్ కింగ్స్ క్రౌన్ కన్వెన్షన్ లో వైభవంగా ప్రారంభమైంది. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్ బ్రాండ్ల సమ్మేళనంగా నిర్వహించిన ఈ ఎక్స్‌పోలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు కూడా పాల్గొన్నాయి. చిన్నారుల కోసం ప్రత్యేక వినోద విభాగం ఏర్పాటు చేయడం విశేషం. కుటుంబ సమేతంగా వచ్చిన సందర్శకులు షాపింగ్‌తో పాటు వినోదాన్ని ఆస్వాదించేలా ప్రదర్శనను తీర్చిదిద్దారు. ఎక్స్‌పో మొదటి రోజునే 5,000 మందికి పైగా సందర్శకులు హాజరై విశేష స్పందన వ్యక్తం చేశారు. ఇది హైదరాబాద్‌లో 'సౌక్ ఎ డెక్కన్'కు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుకకు తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీక్ అహ్మద్ అన్సారీ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీల్ ఉర్ రెహమాన్ హమాన్ రాజకీయ నాయకులు అబ్దుల్ సమీ, సామాజిక సేవకురాలు షహానా బేగం తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ హైదరాబాదీ నటుడు, రచయిత, రియల్ ఎస్టేట్ ఇన్ఫ్లుయెన్సర్ ఫహీం ఉల్ హక్, అలాగే ప్రముఖ సైకాలజిస్ట్ షాజియా సలీం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎక్స్‌పో విజయవంతానికి తీసుకున్న ప్రణాళిక, భద్రతా ఏర్పాట్లు, ఎగ్జిబిటర్లకు కల్పించిన సౌకర్యాలు, అతిథులకు అందించిన ఆతిథ్యంపై వివరించారు. అలాగే మూడు ముఖ్యమైన ప్రకటనలు చేశారు:

**1. ఆరే అటెలియర్ ప్రారంభం:**

హైదరాబాద్‌లో వివిధ ఈవెంట్లకు ప్రీమియం సేవలు అందించేందుకు 'ఆరే అటెలియర్' పేరుతో కొత్త ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థను ప్రారంభించినట్లు వెల్లడించారు.



**2. సౌక్ ఎ డెక్కన్ ట్రస్ట్ స్థాపన:**

సమాజాభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టి, అవసరమైన వర్గాలకు సహాయం చేయడం లక్ష్యంగా 'సౌక్ ఎ డెక్కన్ ట్రస్ట్'ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.

**3. అంతర్జాతీయ స్థాయిలో రెండో ఎడిషన్:**

'సౌక్ ఎ డెక్కన్' రెండో ఎడిషన్‌ను 2026 మార్చి 12 నుంచి 15 వరకు కతర్ దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది అంతర్జాతీయ విస్తరణలో కీలక అడుగుగా భావిస్తున్నారు. ఎక్స్‌పో వేదికను అందంగా అలంకరించడం సందర్శకులను ఆకట్టుకుంది. మొత్తం కార్యక్రమం వారికి ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. సందర్శకుల సానుకూల స్పందనతో నిర్వాహకులు ఉత్సాహం వ్యక్తం చేశారు.

# కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్నాయి...పేద మధ్య తరగతి ప్రజల పిల్లలు ప్రైవేట్ ప్లే స్కూల్ తరహా మౌలిక సదుపాయాలు నాణ్యమైన బోధన కల్పించే విధంగా అంగన్వాడిల బలోపేతానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వం తో కలిసి పని చేసి గ్రామాల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రైతు భరోసా నిధులు త్వరలో విడుదల చేస్తామని అన్నారు. ఏకకాలంలో 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది. విద్య తో సామాజిక అసమానతలు తొలగుతాయి..ఎవరు దోచుకొనిది విద్య మాత్రమే..విద్యా శాఖ మంత్రి గా ముఖ్యమంత్రి విద్య రంగ అభివృద్ది కి కృషి చేస్తున్నారు. ఈ జి ఎస్ పేరు మార్చి నిబంధనలు కఠినతరం చేయటం వల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజా ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలి. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పనుల విషయంలో



అన్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజా గౌడ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బెజ్జంకి మోహన్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, ఏఈ ప్రసాద్, మాజీ సర్పంచ్ జనా స్వరూప గోపి, రమేష్, మాజీ ఎఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపిటిసి గంగాధర్, సీడీపీఓ మమత, నాయకులు ఆది రెడ్డి, వెంకన్న, శేఖర్, శ్రీనివాస్, మండల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యలత చౌరస్తా లో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు తరగతి గదులలో ఉన్న సమయంలో అదనపు భవన నిర్మాణాలు

**విద్యాశాఖ నిబంధనలను విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణాలు, వేళల్లో డొనేషన్లు**

**నిబంధనలను ఉల్లంఘిస్తున్న సెయింట్ జోసెఫ్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క శ్రీశైలం యాదవ్ డిమాండ్**

ఎల్బీనగర్ 27 ఫిబ్రవరి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత రోడ్డు సామనగర్ చౌరస్తాలో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆవరణములో పాఠశాల నడుస్తున్న సమయంలో విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అదనపు పాఠశాల భవనం నిర్మాణం పనులు యదేచ్ఛగా జరుగుతున్నాయి. గతంలో పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్న సమయంలో అక్రమంగా పాఠశాలల భవనాల నిర్మాణాలు జరిగిన సంఘటనలో విద్యార్థులకు అనేక ప్రమాదాలు జరిగిన విషయాలు సంబంధిత అధికారులకు గుర్తు లేదా....? సంబంధిత విద్యాశాఖ, జిహెచ్ఎంసి అధికారులు అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణం ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాల నడుస్తున్న సమయంలో అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మించు కోవడానికి భవన అనుమతులు ఇవ్వకూడదన్న నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి అలవాటు పడిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు బరితెగించి వ్యవహరిస్తున్నారు. వేసవి కాలంలో నిర్మాణం చేసుకునే విధంగా జెహెచ్ఎంసి అధికారులు అనుమతులు ఇవ్వాలని, అంతే కాకుండా విద్యాశాఖ నుండి ఎన్ఓసి తీసుకోకుండా ధన బలంతో అటు జిహెచ్ఎంసి ఇటు విద్యాశాఖ అధికారులను మేనేజ్ చేస్తూ పాఠశాల యాజమాన్యం ఇష్టానుసారంగా



వ్యవహరించడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అదే విధంగా సెయింట్ జోసెఫ్ పాఠశాలలో అడ్మిషన్ పేరుతో విద్యార్థుల నుండి 6 వేల రూపాయలు డొనేషన్లు వసూళ్లు చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. బుక్స్, ట్రాన్స్పోర్ట్, డ్రెస్సుల పేర్లతో సుమారుగా 20 వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తూ విద్యార్థుల రక్తం తాగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మారుస్తు పేరుకేమో మైనార్టీ స్కూల్ అని చెప్పుకుంటూ మైనార్టీ విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా ఎవరైతే డొనేషన్ ఫీజు చెల్లిస్తున్న విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్ ఇస్తూ విద్యను వ్యాపారంగా మార్చేస్తున్న సెయింట్ జోసెఫ్ పాఠశాలలను సంబంధిత విద్యాశాఖ జిహెచ్ఎంసి అధికారులు తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ సెయింట్ జోసెఫ్ పాఠశాలలపై పేరెంట్స్ కమిటీ మరియు ఫీజు నియంత్రణ కమిటీ వేసి వెంటనే పాఠశాలలపై జరుగుతున్న ఆర్థిక దోపిడిని అరికట్టాలని, విద్యాశాఖ ఉన్నత అధికారులను కోరారు.

# అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటున్న పలు దినపత్రికలు

**స్టేట్ అక్రిడేషన్ కు లక్ష రూపాయలు**

**డిస్టిక్ అక్రిడేషన్ కు 50 వేల రూపాయలు**

**మండల అక్రిడేషన్ కు 20 వేల రూపాయలు**

**సంస్థలో పని చేస్తున్నా కార్డుకు డబ్బులు చెల్లించాల్సిందే**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 27 : పత్రికా రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని పలు యూనియన్లు రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతర పోరాటం చేస్తున్నాయి. జర్నలిస్టుల హక్కులను కాపాడుకునేందుకు కోర్టులను సైతం ఆశ్రయించి సాధించుకుంటున్నాయి. వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులకు యూనియన్ల అండ దండలు ఈ విధంగా ఉంటే మరోవైపు కొన్ని పత్రికలు ఈ అవకాశాలను ఇన్ క్యాష్( డబ్బులు) చేసుకుంటున్నాయి. సంస్థ లో పని చేస్తున్నా జాంతానై అక్రిడేషన్ కార్డు కావాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం పత్రికా రంగంలోకి వచ్చిన ఓ దినపత్రిక దశాబ్ద కాలం నుంచి అక్రిడేషన్ కార్డుల అమ్మకానికి తెరలేపింది. మొదట్లో నామమాత్రంగా డబ్బులు తీసుకొని కార్డులను అమ్మకానికి పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ కార్డుల మంజూరులో కఠినంగా వ్యవహరించడంతో ఆ దినపత్రికకు ఏటా కాసుల వర్షం కురిపిస్తుంది. గతంలో మంజూరు చేసినప్పుడు పదివేల నుంచి 30 వేల రూపాయల వరకు వసూలు చేశారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించడంతో స్టేట్ అక్రిడేషన్ కు లక్ష రూపాయలు, డిస్టిక్ అక్రిడేషన్ కు 50 వేల రూపాయలు, మండల అక్రిడేషన్ 20000 రూపాయలు చొప్పున టారిఫ్ ను ప్రకటించారు. వామ్మో అంత డబ్బా అంటూ ఎవరూ ముందుకు రాకపోవడంతో 20 వేల రూపాయలు నుంచి 50 వేల రూపాయలకు వరకు అక్రిడేషన్ కార్డులను మార్కెట్లో అమ్మకానికి పెట్టారు. దశాబ్దాలుగా సంస్థలు పనిచేస్తున్నామన్న అవేమీ పనికిరావు డబ్బులే కావాలి అంటూ మొండికేస్తున్నారు. స్తోమత లేని అసలు సిసలు పాత్రికేయులు పక్కకు పోతుంటే డబ్బులతో అక్రిడేషన్ కార్డుల కోసం కొందరు ముందుకు రావడంతో ఆ సంస్థకు ప్రతిసారి మూడు పువ్వులు ఆరు కాయలే. సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిషన్లు ఇచ్చి మిగిలిన వాటిని అమ్ముకున్న పోనీలే అని సర్దుకుపోవచ్చు. ఆ సంస్థ ప్రారంభం నుంచి పనిచేస్తున్న పాత్రికేయులకు రెమ్యూనరేషన్ ఇచ్చిన పాపాన పోలేదు. పైగా జిల్లాలు, నియోజక వర్గాలు, మండలాలు, వార్డులు, డివిజన్ల వారీగా ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి ప్రతి




నెల ఒక్కో రిపోర్టర్ నుంచి మూడు వేల రూపాయల నుంచి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

ఒక్కో సర్కిల్ ను సుమారు 50 వేల రూపాయల వరకు బేరమాడి ప్రతి నెల ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. మంజూరైన అక్రిడేషన్ కార్డుల కాల పరిమితి రెండు సంవత్సరాలు కాగా కొత్త కార్డుల మంజూరులో ఆలస్యమైతే ఆ సంస్థ కలెక్టర్, డి పి ఆర్ ఓ లకు లెటర్లు పంపించి తాము సూచించిన వాళ్లకే స్టిక్కర్లు వేయాలి, ఇతరులకు వేయొద్దంటూ చెప్పడం విడ్డూరం. డిపిఆర్ఓ స్టిక్కర్లు వేయనంత మాత్రాన బస్సు పాస్ ల మంజూరును అడ్డుకున్నది లేదు. ఆ సంస్థ ఆ విధంగా చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. ఒక పైశాచిక ఆనందం తప్ప. ప్రభుత్వ లక్ష్యాన్ని, పాత్రికేయుల హక్కులను కాలరాస్తున్న పలు దినపత్రికల పనితీరును ఆయా జిల్లా కలెక్టర్లు నిశితంగా పరిశీలించి వాస్తవాలపై విచారణ జరిపి డబ్బులకు అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటూ ఆయా దినపత్రికలు సూచిస్తున్న పేర్లకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయవద్దని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. యూనియన్ల చిత్తశుద్ధిని తుంగలో తొక్కి అక్రిడేషన్ కార్డులను నమ్ముకుంటున్న పలు సంస్థలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.



# ఓమెగా కలేజ్ లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27: రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా హబ్సిగూడ ఓమెగా కాలేజీలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు డీసీపీ రాములు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై మార్గదర్శనం చేశారు. ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కె. సత్యనారాయణ, ఎస్ఐ శరత్ చంద్ర, సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఎడమ వైపు ఓవర్‌టేకింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గురువా రెడ్డి, మేనేజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. యమధర్మరాజు వేషధారణలో అర్జునరావు చేసిన ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. రహదారి నియమాలు పాటించకపోతే కలిగే పరిణామాలను వినూత్నంగా వివరించారు. ఓమెగా కాలేజీ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.




# పోలీస్ కళా బృందంచే రోడ్డు భద్రతా నియమావళి పై అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

జిల్లా ఎస్ పి శ్రీ అశోక్ కుమార్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సూచనలను అనుసరించి రాయికల్ ఎస్ఐ శ్రీ సుధీర్ రావు ఆధ్వర్యం లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ నందు శుక్ర వారం రోజున పోలీస్ కళా బృందంచే సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నియమావళి లో భాగంగా ఎర్రివ్ - ఎలీవ్ కార్యక్రమం, ఆధునిక చట్టాల పైన అవగాహన కల్పించారు. లో విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతినబూనినారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మార్పు వస్తుందని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, పుష్పలత, భవానీ, శైలజ, పోలీస్ కళా బృందశీ పోలీస్ కానిస్టేబుల్ మనోజ్ కుమార్, గడ్డం రమేష్, కమల్, సతీష్, లక్ష్మణ్, హనుమంత్ పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాదాద్రి జిల్లా కొత్త కలెక్టర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి శుక్రవారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి కొత్త కలెక్టర్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రత్యేక రక్షణ చట్టం కోసం న్యాయవాదుల పోరాటం

కల్వకుర్తి ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-న్యాయ వాదుల పై జరుగుతున్న దాడులు, బెదిరింపులు మరియు అవమానకర సంఘటనలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళనలు ప్రారంభించారు. న్యాయవాదుల గౌరవం, భద్రత పరిరక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తూ కల్వకుర్తిలోని కోర్టు ఆవరణంలో 4 రోజుల నుండి నిరాహార దీక్ష సాగుతుంది. ఈ దీక్షను మార్చాల గ్రామ సర్పంచ్ కృష్ణా రెడ్డి, బావండ్ల మధు,నిమ్మరసం ఇచ్చివిరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడ న్యాయవాదుల దీక్షను విరమింపజేసే కార్యక్రమంలో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. సమాజంలో న్యాయవ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర అమూల్యమైనదని, వారి పై జరుగుతున్న దాడులు, బెదిరింపులు మరియు అవమానకర సంఘటనలు చాలా బాధాకరం మరియున్యాయవాదుల గౌరవం, భద్రత కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. వారి భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని చేస్తున్న డిమాండ్ న్యాయమైనదని ప్రభుత్వం ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కల్వకుర్తి కోర్టు ఆవరణంలో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదుల సంఘీభావం, తెలిపారు.



## సాయి దామంలో బజరంగ్ దళ్ శిక్షణ వర్గ ఏర్పాట్లపై సమీక్ష

### కుషాయిగూడలో 54 అడుగుల హనుమాన్ విగ్రహా సందర్శన

### హిందువుల ఐక్యతే సమాజ బలమని పిలుపు

కాప్రా, వార్త మిర్రర్ ,ఫిబ్రవరి 27: మార్చి 7 నుంచి 14 వరకు మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా సాయి దామంలో నిర్వహించనున్న అఖిలభారత బజరంగ్ దళ్ శిక్షణ వర్గ (శిబిరం) ఏర్పాట్ల పరిశీలన, సమీక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా అఖిలభారత బజరంగ్ దళ్ జాతీయ అధ్యక్షులు కిషన్ ప్రజాపతి కుషాయిగూడకు విచ్చేసి శిబిర ఏర్పాట్లపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం కుషాయిగూడ శివాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి యువత ధర్మ మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. 'లవ్ జిహాద్' పేరుతో హిందూ యువతులను లక్ష్యంగా జరుగుతున్న సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిందువులను కులాల వారిగా విభజించి ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంటూ హిందువులంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత్ బజరంగ్ దళ్ సంయోజక్ కుమారస్వామి, తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ రాష్ట్ర బజరంగ్ దళ్ సంయోజక్ శ్రీకాంత్, భాగ్యనగర్ సంయోజక్ విశాల్, కుషాయిగూడ ప్రఖండ ప్రముఖ సాకేత్ అరుణ్, యశ్వంత్ సాగర్, రాగిరి వరుణ్ సాకేత్, బీజేపీ నాయకులు సురేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్, రేగొండ వెంకులు, లక్ష్మణ్ గౌడ్, గణేష్ గౌడ్, వెంకటాచలం, జీవీఎన్ రావు, సంపత్ రావు, సహదేవ్ గౌడ్, పిట్టల రాజు, దయానంద్, అప్పి, శ్రీకాంత్, శ్రీధర్, సోమేశ్ నాయుడు, కళావతి తదితరులు పాల్గొన్నారు.



## ఊర్కొండపేటలో మహిళా సంఘానికి భూమి పూజ

### - గ్రామ అభివృద్ధి మహిళా సాధికారతే లక్ష్యం.

### - సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ ప్రతినిధి:–

ఊర్కొండపేట గ్రామంలో శుక్రవారం మహిళా సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజకు గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై వేద పండితులతో భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా సంఘాల సభ్యులు తమ సమావేశాలు మరియు ఇతర కార్యక్రమాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక, సామాజిక సాధికారత మరింత బలోపేతం అవుతుంది. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకం. ఈ భవనం వారి కార్యకలాపాలకు ఎంతో దోహదం చేస్తుంది" అని తెలిపారు.అలాగే, నియోజకవర్గ శాసనసభ్యుడు అనిరుధ్ రెడ్డి సహకారంతో ఊర్కొండపేట గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమనీ వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, వార్డు సభ్యులు రామాంజనేయులు, సహదేవ్, గ్రామ నాయకులు అజహర్, జహీర్, చంద్రయ్య, హరీష్, లైన్మెన్ వల్య నాయక్, సంజన్న, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న గణేష్ ముదిరాజ్...

మియాపూర్ వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్, పిఎ నగర్ లోని తిరుపతి ఇంట్లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ పవిత్ర కళ్యాణోత్సవం ఎంతో భక్తి, శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా. ఈ దివ్య వేడుకలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. రేణుక మాత కటాక్షం ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని, గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లూ తెలిపారు.



## రాయికల్ మండల వార్డ్ మెంబర్ ఫోరమ్ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో జరిగిన మండల వార్డ్ మెంబర్ ఫోరమ్ సమావేశంలో మండల అధ్యక్షుడిగా నిగ భుమేశ్వర్ ని, ఉపాధ్యక్షుడిగా జక్కుల పృధ్విరాజ్, ప్రధాన కార్యదర్శిగా అయిలవేని నరేందర్, కోశాధికారి గా తునికి రంజీత్ లను మండల వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వార్డ్ మెంబర్ ఫోరమ్ అధ్యక్షులు పాల్గొని నూతన కమిటీ ధృవీకరణ పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

### అమ్మ వారికి ముడుపు సమర్పణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27

జగిత్యాల పట్టణశీ లోని చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ప్రసాదం, ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. అనంతరం శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలో.. మహాభారతం పుస్తకం ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ల స్వాతి, సునీత, తార, హర్షిణి, గంగవ్వ. అర్చకులు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు....

### బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం, వార్డు సభ్యులకు దిశా నిర్దేశం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా 2వ బ్యాచ్ 18 గ్రామాల వార్డ్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి రాయికల్ ఎంపీవో సుష్మా ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులు గ్రామ అభివృధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. శిక్షకులు దేవదాస్ మాట్లాడుతూ వార్డ్ సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో వారి భాధ్యతను, త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణలో వార్డు సభ్యుల పాత్రను వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో వార్డ్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సహ శిక్షకులు కృష్ణ చైతన్య, తిరుపతి, నరేష్ పాల్గొన్నారు. ఈ 5 రోజుల శిక్షణ వల్ల నిధుల వినియోగం, ప్రజల జీవన నాణ్యత పెంచడం కోసం ఏమి చెయాలి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికను ఎలా సిద్ధం చేయాలనే విషయాలపై స్పష్టత వచ్చింది అని శిక్షణ పొందిన భూపతిపుర్ వార్డు సభ్యులు శ్రీమతి మగ్గిడి సంధ్య గారు తెలిపారు.

# శేరిలింగంపల్లి లో సేవలాల్ భవన నిర్మాణానికి 2.5 లక్షల విరాళం...

### కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల కట్టుబాటు చూపిస్తూ బీఆర్ఎస్ యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సేవలాల్ భవన నిర్మాణానికి రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు).విరాళంగా అందించారు. ఈ చెక్కును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గ చేతుల మీదుగా సేవలాల్ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ నాయక్ కి ఘనంగా అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేవలాల్ కమిటీ తరఫున భవన నిర్మాణం కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ నాయక్ ను సేవలను ప్రశంసిస్తూ, సమాజాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాగే యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సామాజిక బాధ్యతాభావం, సేవా దృక్పథం మరియు నిబద్ధతను అభినందిస్తూ, ఇలాంటి యువతే పార్టీకి మరియు సమాజానికి భవిష్యత్ బలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి , సేవలాల్ కమిటీ సభ్యులు సుభాష్ నాయక్, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, బాప్య నాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ , సంగారెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమాజ నిర్మాణం అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపించాలి అనే సందేశాన్ని ఈ విరాళం ద్వారా పొట్ట నరేందర్ యాదవ్ స్పష్టంగా చాటిచెప్పారు. సేవలాల్ భవనం నిర్మాణం పూర్తయి, సమాజానికి ఒక ఆధ్యాత్మిక మరియు సామాజిక కేంద్రంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

## టిఎన్జివో విద్యాశాఖ జిల్లా ఆధ్యక్షులు కు డి.ఈ.వో చేతుల మీదుగా ఆర్యుపిపి భగవద్గీత ప్రదానం...

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడిపిల్లల కథలకు ఆహ్వానం...

### జగిత్యాల జిల్లా విద్యశాఖాధికారి కె. రాము...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కథా రచనలను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో) స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు కె. సుగుణాకర్ కు డీఈవో చేతుల మీదుగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీతను ప్రదానం చేపించారు. అలాగే సుగుణాకర్ చేస్తున్న సేవలను, జాతీయభావనను కొనియాడుతూ డిఈవో, ఆర్యుపిపి జిల్లా శాఖ అధ్యక్షులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు తమకు నచ్చిన ఏదైనా ఒక అంశంపై ఒక పేజీకి మించకుండా తెలుగు, హిందీ లేదా ఇంగ్లీష్ భాషల్లో కథలు రాసి పంపాలని సూచించారు. కథల్లో నైతిక విలువలు, మానవతా భావాలు, నీతినిజాయితీ వంటి అంశాలు ప్రతిఫలించాలని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే కథా రచన అలవాటు పెంపొందితే భవిష్యత్తులో వారు మంచి రచయితలుగా ఎదగగలరని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు కథలను తప్పనిసరిగా పంపాలని సూచించారు. అందిన కథలను పరిశీలించి ఉత్తమ కథలను ఎంపిక చేసి మార్చి మొదటి వారంలో పుస్తకరూపంలో వెలువరించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బాలసాహిత్య సృజనకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. కథలను మార్చి 15వ తేదీలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపాలని సూచించారు. వివరాలకు 8985348424 నంబర్‌కు లేదా ఎఎమ్ఓ ఎం. చంద్రశేఖర్ రెడ్డిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్యుపిపి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్, గౌరవ అధ్యక్షులు అలకట్ల సత్యనారాయణ, వేల్పుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు చేసిన మహిళా న్యాయవాదులను పోలీసులు వెంటనే విడుదల చేయాలి

### న్యాయవాది ఉడుతల జ్యోతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వాదులంతా చలో సెక్రటేరియట్ లో భాగంగా పాదయాత్ర ద్వారా సెక్రటేరియట్ నీ ముట్టడించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ వాది ఉడుతల జ్యోతి మాట్లాడుతూ సెక్రటేరియట్ కు ముట్టడికి వస్తున్న అనేకమంది మహిళా న్యాయవాదులను మరియు న్యాయవాదులను అక్రమ అరెస్టు చేసి తెలియని ప్రదేశానికి డీసీఎంలలో తరలించిన పోలీసులు వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులతోని న్యాయవాదులకు రక్షణ చట్టాల్ని ఏర్పాటు చేసే అవకాశాలను కప్పిపుచ్చలేరని ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా న్యాయవాదుకు రక్షణ చట్టాలని ఏర్పాటు చేయవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు

## న్యాయవాదుల గౌరవం, భద్రత పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి

### హైకోర్టు న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిన్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, మరియు అవమానకర సంఘటనలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్ మాట్లాడుతూ సమాజంలో న్యాయవ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అని, ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర అమూల్య మైనదని వారి పై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, మరియు అవమానకర సంఘటనలు చాలా బాధాకరమని అన్నారు. న్యాయవాదుల గౌరవం, భద్రత, కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత వారి భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయమైందని ప్రభుత్వం ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు



## మున్సిపల్ కౌన్సిలర్ ల హక్కులకు భంగం

**- అధికార పదవి లేని నాయకులు హద్దులు దాటితేడఆందోళన తప్పదు**

**- కౌన్సిలర్ గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి**

కల్వకుర్తి, ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 3వ మరియు 12వ వార్డుల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ కార్యక్రమాలపై 12వ వార్డు కౌన్సిలర్ గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రజల చేత ఎన్నికయిన కౌన్సిలర్, చైర్మన్, ఎమ్మెల్యే కాని, వార్డు కౌన్సిలర్ లకు తెలియకుండా కేవలం ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులుగా భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించడం సరైన పద్ధతి కాదని 12వ వార్డు కౌన్సిలర్ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పత్రికలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం జరిపి, తప్పుదారి చూపడం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టి కార్యక్రమాలు నిర్వహించడం మున్సిపల్ కౌన్సిలర్ల హక్కులకు భంగం కలిగించడమే కాక, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వారిని అవమానించడం అని ఆమె పేర్కొన్నారు. ప్రజలు తిరస్కరించిన వ్యక్తులు ఎలాంటి అధికార పదవి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని ఆమె హెచ్చరించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మరియు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్తున్నామని, తగిన చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలియజేశారు.



## శ్రీలక్ష్మీనర్సింహ ఫాస్ట్ ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్ల శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీలక్ష్మీనర్సింహ ఫాస్ట్ ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సి హెచ్ యాదయ్య సర్పంచ్ చేపంగి ప్రవీణ్ దాంతోజు నర్సింహ చారి, కె జె ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండలం విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**--ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - శ్రీరాములు అందెల**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు మెంబర్లను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జే.కే.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహక చెక్కులను అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీని కాదని మండల ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అపూర్వ విజయాన్ని అందించి 12 సర్పంచ్లను గెలిపించుకున్నారని...వాళ్ల నమ్మకాన్ని అదేవిధంగా కొనసాగించేలా గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని... అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సాద మల్లారెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవి

**సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులకు "మిమి క్రాఫ్ట్స్" లో ఉచిత శిక్షణ**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లో భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, ఈ కలలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్నట్లు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల లో దుస్తులు డిజైన్ల తయారీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్స్ లో గురువారం ఆయన ఉచితంగా స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్ లలో శిక్షణ నిచ్చారు. భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవని వివరించారు. పూర్వకాలం నాటి ప్రింటింగ్ పద్ధతులను నేటి తరానికి అనుగుణంగా మార్పులు చేసి ఫ్యాషన్ వస్త్రాలను రూపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. వస్త్రాలు దుస్తుల తయారీలో నిత్య నూతనంగా వ్యవహరించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్లను దుస్తులను మార్పులు చేయాలని సూచనలు ఇచ్చారు. సామాజిక విజ్ఞాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ పూజ మాట్లాడుతూ, తమ కళాశాలలో పాఠాలతో పాటు క్షేత్రస్థాయిలో కార్యశాలలు ప్రత్యక్ష శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. నైపుణ్యాన్ని పెంచుకుంటే ఫ్యాషన్ డిజైనర్లుగా ఇంటర్ ప్రెన్యూర్లుగా టీచింగ్ ప్యాకెల్టీలుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి తాళం పగులగొట్టి విదేశీ కరెన్సీ చోరీ....



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్‌లో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన గృహ యజమాని ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు విదేశీ కరెన్సీతో పాటు దుస్తులు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం ప్రాజయ్ షెల్టర్స్, బీకే ఎన్‌క్లేవ్‌కు చెందిన పర్వతం శ్రీనివాసులు రెడ్డి (54) ఈ నెల 22న కార్యాలయ పనిమీద మెదక్‌కు వెళ్లగా, 25న ఉదయం తన ఇంటి తాళం పగులగొట్టి లోపల సామాను చిందరవందరగా పడివున్నట్లు పొరుగువారు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి చేరుకున్న ఆయన పరిశీలించగా 800, మలేషియా రింగిట్ 680, వెస్ట్ ఆఫ్రికా ఘానా కరెన్సీ సీడి 1,600, థాయ్ బాత్ 200, సింగపూర్ డాలర్లు 150తో పాటు కొన్ని దుస్తులు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరు మైనర్లు కాగా, ప్రధాన నిందితుడిగా బొల్లారం ప్రాంతానికి చెందిన యువకుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల వద్ద నుంచి సీడి 600, 400, సింగపూర్ కరెన్సీ 20 స్వాధీనం చేసుకోవడంతో పాటు ఘటనకు ఉపయోగించిన స్కూటీ, మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. మిగిలిన నిందితుల పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన శ్రీరాములు అందెల

**- మొన్న సాయి కిషోర్ పై నేడు క్యాబ్ డ్రైవర్ సురేష్ పై వరుసగా దాడి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 :

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వరుసగా ఒక వర్గం వారు హిందువులపై దాడులు జరుపుతున్న నేపథ్యంలో ఇటీవల నాగోల్ లో మొబైల్ సెంటర్ నిర్వాహకుడు ఖదీర్ సాయి కిషోర్ పై దాడి చేసిన విషయం తెలిసినదే కాగా నిన్న రాత్రి హిందూ క్యాబ్ డ్రైవర్ సురేష్ తన కారుపై జైశ్రీరామ్ అని రాసుకున్నందుకు కేవలం హిందువు అని టార్గెట్ చేసి ఒక వర్గానికి చెందిన యువకులు దాడి చేసి సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ను ముట్టడించి నిరసన తెలిపారు. వారి వెంట జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్లు బిజెపి రాష్ట్ర నాయకులు హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



## బీజేపీ ప్రశ్నిస్తేనే కదులుతున్న జిహెచ్ఎంసి అధికారులు!

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 : మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నిరసన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) అధికారులు స్పందించి శుక్రవారం సమస్యలపై పనులు ప్రారంభించడం గమనార్హంప్రజల సమస్యలను స్వయంగా పరిష్కరించాల్సిన అధికారులు, ఆందోళన తర్వాతే చర్యలు తీసుకోవడం బాధాకరమని ప్రజల హక్కుల సాధన కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది బడంగ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు



## 13వ,12వ వార్డు కౌన్సిలర్లు బతుల వాణి విప్లవ్ గౌడ్,పాక చిరంజీవి సన్మాన కార్యక్రమం...

వార్తమిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 27

చౌటుప్పల్ మున్సిపాలిటీ లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 13వ వార్డు కౌన్సిలర్ బతుల వాణి విప్లవ్ గౌడ్ ని 12వ వార్డు పాక చిరంజీవి ను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షులు వర్కాల రాము గౌడ్,తూర్పాటి శంకరయ్య,గొల్లపల్లి వెంకటేష్,అవిశెట్టి నరసింహ, పులకరం రాజు,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు